

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## చెన్నైలో కరాటే మెడల్స్ సాధించిన ముత్తుకూరు విద్యార్థులు



**ముత్తుకూరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలానికి చెందిన వారు కరాటేలో విజయం సాధించారు. కరాటి మాస్టర్ కె.ధనుష్ ఆధ్వర్యంలో నిర్వహిస్త న్న సింహపురి కరాటే అకాడమి విద్యార్థులు చెన్నై థామస్ మౌంట్‌లో నేషనల్ నేషనల్ ఫోర్ట్ ఇండోర్ ఆడిటోరియంలో నిర్వహించిన 14వ షోటుకై నేషనల్ ఛాంపియన్ షిప్ 2023లో ముత్తుకూరు చెందిన సింహపురి కరాటే అకాడమీ 8మంది విద్యార్థులు నేషనల్ మెడల్స్ సాధించారు. మౌనిక, సాయిలక్ష్మి, జస్వంత్ శేషరినాయ్, నిఖిల్‌కుమార్ గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. అలాగే మహ్మద్ అలీ, లిఖిత, స్నేహలత సిల్వర్ మెడల్, కార్తీకేయ, ప్రణవీ బ్రాస్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ మెడల్స్ సంపాదించుకున్న అందరూ నేషనల్ లెవెల్ పోటీకి అర్హత సంపాదించుకున్న అందరూ నేషనల్ లెవల్ పోటీకి అర్హత సంపాదించుకున్నారు. ఈ మెడల్స్ స్థానిక ఎమ్మెల్యే కరాటి త్యాగరాజన్, షోటుకై నేషనల్ కరాటి ఛాంపియన్ నిర్వహకులు అల్తాఫ్ ఆలం చేతుల మీదుగా అందించారు. ఈ కరాటి పోటీల్లో అతు యృత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను అభినందించారు. మునుముందు అనేక బహుమతులు గెలుపొంది రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాక్షించారు.

## రిస్క్ ఉన్నవారికి ఉచితంగా హెపటైటిస్ వ్యాక్సిన్

**నెల్లూరు ఫిబ్రవరి 6, ప్రభాతవార్త-వైద్యం** హెచ్ఐవీ, ఇతర హైరిస్క్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా హెపటైటిస్-బి వ్యాక్సిన్ వేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. అందుకు సంబంధించి గోడపత్రికను స్థానిక సంతపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో పెంచలయ్య డాక్టర్ వెంకటప్రసాద్, ఇతర డాక్టర్లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ రోజు రోజుకి దేశంలో హెపటైటిస్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారన్నారు. హెపటైటిస్ ఉన్నవారు ముందుగా చికిత్స తీసుకుంటే 90శాతం మందికి నయం అవుతుందన్నారు. హెపటైటిస్-బి అనేది కాలేయ సంబంధిత వ్యాధన్నారు. ఇది సోకిన వ్యక్తి యొక్క రక్తం, వీర్యం ఇతర శరీర ద్రవాల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్నారు. అలాగే సూదులు, సిరంజిలు పంచుకోవడం ద్వారా, తల్లి నుండి బిడ్డకు వస్తుందని వెల్లడించారు. ఈ వ్యాధి ఉన్నవారి లక్షణాలు త్వరగా బయటపడవన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ముందస్తుగా మూడు డోసుల హెపటైటిస్-బి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి బయటపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాల పరిమితి దాటిన వాహనాల వేలం

**నెల్లూరు ఫిబ్రవరి 6, ప్రభాతవార్త-వైద్యం:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జీవిత కాల పరిమితి దాటి నిరుపయోగంగా ఉన్న 23 వివిధ రకాల వాహనాలను తుక్కు కింద విక్రయించేందుకు ఈ-వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సోమవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మొత్తం వాహనాలను ఈ నెల 15న ఈ-వేలం పాట నిర్వహించడానికి తీర్మానించడం జరిగింది. గుర్తింపు పొందిన పాటదారులు ఈ వెబ్‌సైట్ ద్వారా హెచ్‌టీటీపి.//కొనుగోలు.ఏపీ.జీవోవి.ఇన్ లో సంప్రదించి కనీస రుసుమును చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

# స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యం




**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** సోమవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతకుమునుపు కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి స్పందన అర్జీల పరిష్కారం, ముఖ హాజరు, కోర్టు కేసుల పరిష్కారం, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు జిల్లా అధికారులు వారికి వచ్చిన స్పందన అర్జీలను చూడకపోవడం సరైనది కాదన్నారు. ప్రతి రోజు వారి లాగిన్‌లను తెరిచి ప్రజల అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పరిష్కారంపై తరచూ సమీక్షిస్తున్నారన్నారు. జిల్లాలో పరిష్కారం అవుతున్న స్పందన అర్జీల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా ఆడిట్ బృందం ఒకటి పని చేస్తుందన్నారు. వారు వివిధ ప్రభుత్వ శాఖల్లో స్పందన అర్జీల పరిష్కార వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి వారం వారం అందించే నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లా అధికారులు స్పందన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిష్కారంలో విధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. వచ్చిన దరఖాస్తులే మళ్లీ మళ్లీ రాకుండా చూడాలన్నారు. నిర్ణీత గడువులోనే అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో ముఖ హాజరుకు సంబంధించి ఇంకా చాలా ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వారి పేర్లను నమోదు చేసుకోలేదని, కొందరు నమోదు చేసుకున్న సరిగా వినియోగించడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ముఖ హాజరులో పేర్లు నమోదు చేయడంతో సహా ప్రతి రోజూ నూటికి నూరు శాతం ముఖ హాజరు అయ్యేలాగా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో 1644 కోర్టు రిట్ పిటిషన్‌లు, 307 కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రధానంగా జలవనరుల శాఖలో 186 పంచాయతీరాజ్ శాఖలో 41 కేసులు అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కోర్టు ధిక్కరణ కేసులకు వెంటనే కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేసి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. శనివారం రోజున గృహ నిర్మాణ దినంగా పరిగణించి క్షేత్ర స్థాయిలో జగనన్న లేఅవుట్‌లను పరిశీలించాలని చెప్పడం జరిగిందని ఆ మేరకు ఎవరెవరు పర్యటించారని విచారించి జగనన్న లేఅవుట్‌లో స్థితిగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇకపై జిల్లాలో అన్ని చోట్ల గృహ నిర్మాణాలు ఊపందుకోవాలని రోజు వారి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కావలి రానున్నారని ఆ రోజున చుక్కల భూములు, రీ సర్వే కార్యక్రమం సంబంధించి ప్రత్యేక ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో చేపట్టవలసిన పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి మంజూరు కోసం ఈ సోమవారమే ఉన్నతాధికారులకు పంపాలన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపులపై విజిలెన్స్ దాడులు



**వరికుంటపాడు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండలంలోని తూర్పు బోయమడుగుల జడదేవి, వరికుంటపాడు గ్రామాలలో ఉన్న రేషన్‌షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో తూర్పు బోయమడుగుల షాపు నందు 3 వేల కిలోల బియ్యం తక్కువగా ఉండడం వరికుంటపాడు షాపు నందు వెయ్యి కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించి వారిపై చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ డిప్యూటి కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ విష్ణురావు, ఎఇ సంగమేశ్వరరెడ్డి, సిఐలు వ ూ ణి క్యా ల రా వు , న ు ధా క ర్ రె డ్డి , ఏ ఇ వెంకటరెడ్డి, ఎస్ఆర్ఒ గోపాలకృష్ణా, సివిల్‌సప్లయ్ డిప్యూటి తహసిల్దారు జనార్దన్, పాల్గొన్నారు.

## మంచు దుప్పటి













పల్లెలతో పాటు పట్టణాలు, నగరాలను సైతం మంచు కమ్మేస్తుంది. ఉదయం 9 గంటల వరకు రోడ్డుపై వెళ్తుంటే పక్కన మనిషి కూడా కనిపించే పరిస్థితి లేదు.

ఫోటోలు: నందా మాల్యాద్రి

## గృహ సారధులు విజయానికి వారధులు



**ఆత్మకూరు, ఫిబ్రవరి6ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలను వాలంటీర్లు ప్రజలకు సక్రమంగా అందేలా కృషి చేస్తున్నారని , వారి పరిధిలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన గృహసారధులు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అమలు జరిగేలా చేసి వైఎస్ఆర్‌సిపి మరో మారు ఘన విజయానికి వారధులుగా పనిచే యాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్ లో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్‌తో కలిసి ఆత్మకూరు రూరల్, టౌన్ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారధులతో శిక్షణా సమావేశం నిర్వ హించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో తాను చేసి న పనులను చూసి ఓటేయండి, మూడున్నర సంవత్సరాల్లో తాను అందచేసిన లబ్ధి చెప్పిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు . గత ఎన్నికలకు ముందు ప్రజలకు హామీలు ఇచ్చి 151 సీట్లు గెలుపొందారని, ఇప్పుడు అమలు చేసిన హామీలతో గడపగడపకు వెళ్ళి ప్రతి ఒక్కరికి వివరించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీంతో 175స్థానాల్లో విజయం సాధించడం తథ్యమన్నారు. అనేక సంక్షేమ పథకాలను అందజేయడంతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయంపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ మరోమారు ఆశీర్వదించాలన్నారు .ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడానికి గృహసారధులు, సచివాలయ సమన్వ యకర్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాలను ప్రతి గడపలో వివరిస్తూ ముఖ్య మంత్రికి అండగా నిలవాలన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గృహసారధులు శ్రమించాలన్నారు. గృహసారధుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అంద చేసే కిట్లు, అందులోని వస్తువులను గురించి వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల వద్ద మన ప్రభుత్వ పనితీరు ఏవిధంగా ఉందో ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, మండల కోఆర్డినేటర్లు , మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా ప్రతి ఇంటికి మన పార్టీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అనంతరం సచివాలయ మండల కోఆరి ్డనేటర్లు , మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను , పరిశీలకులను ఘనంగా శాలువాలతో సత్క రించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకట రమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, వైసిపి నాయకులు డాక్టర్ ఆదిశేష ్యయ్య, అల్లారెడ్డి ఆనందరెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పి.ప్రసన్నలక్ష్మి, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## కళ్యాణం.. కమనీయం





**కోవూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రా వతి సమేత భావనారుషి స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్స వా లు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. ప్రాత:కాలమునే ఆల యంలో స్వామివారికి ఆలయ అర్చకులు కె. నమ:శివాయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించా రు. అనంతరం స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని రుత్వికులు కడుకమనీయంగా అత్యంత వైభవంగా చేప ట్టారు. ఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణ విశిష్టతను పాల్గొన్న భక్తులకు వివరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కె. వెంకటరమణయ్య, పద్మా వతి దంపతులు వ్యవహరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారు గజవాహన సేవలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఇనమ డుగు పురవీధుల్లో గ్రామోత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా ఎం. రామకృష్ణారావు, రాధిక, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన



**సంగం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఐ రవినాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవ్వరైనా డ్రగ్స్ తీసుకుంటున్నట్ల14500కి ఫోన్ చేయాలని సూచించారు. డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనమై పోతాయని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి పాల్గొన్నారు.

# కావలి రూరల్ మండలంలో కేంద్ర బృందం పర్యటన



**కావలి రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై మూల్యాంకన చేయుటకు జాతీయ స్థాయి మూల్యాంకన బృందం సోమవారం కావలి రూరల్ మండలంలోని గౌరవరం, సర్వాయపాళెం గ్రామ పంచాయతీలలో పర్యటించింది.

ఆయా గ్రామాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉపాధి హామీ పథకం, రైతు భరోసా, జలజీవన్ మిషన్, పెన్షన్స్, అంగన్‌వాడీ మాతృ వందన పథకం, స్వయం సహాయక సంఘాలకు ఎన్ఆర్ఎల్‌యం ద్వారా జీవనోపాది కల్పన, నూరు శాతం టీకాలు, పంచాయతీ నిధుల నిర్వహణ తదితర వాటిపై మూల్యాంకన, లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి మూల్యాంకన కమిటీ ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ కిరణ్, కావలి ఆర్డీవో శీనానాయక్, అడిషనల్ ప్రాజెక్ట డైరెక్టర్ నిర్మలాదేవి, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, తహశీల్దార్ కోలగట్ల మాధవరెడ్డి, క్లస్టర్ ఎపిడి మృదుల, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ బృందం పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి గ్రామాల అభివృద్ధి కొరకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన



**కోవూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ప్రస్తుతం త్వరలో రానున్న వ్యవసాయ సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు సివిల్ స్లయిస్ డీఎం వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ, శాంతి నగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రాల్లో సోమవారం ఆయన వ్యవసాయ శాఖ సహాయకులతో సీజన్‌కు సంబంధించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి ధాన్యం పండించిన రైతులు రైతుభరోసా కేంద్రాల ద్వారా మిల్లులకు ధాన్యం పంపించే ఏరానపట్లు చేపడుతున్నామన్నారు. రైతులు నేరుగా మిల్లులకు వెళ్లి అడగాల్సి న అవసరం లేకుండా క్షేత్రస్థాయిలోనే ఏయే చర్యలు చేపట్టాలి అనే అంశంపై జిల్లా అధికారుల సూచనల మేరకు గత సీజన్‌కు ఏయే ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారో ఆయా ప్రాంతాల్లో ఉన్న అధికారులతో ముందస్తుగా చర్చించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పడుగుపాడు సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి గత సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సంబంధించి సొసైటీకి రావాల్సి న కమీషన్ నేటికీ రాలేదని జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిశీలనలో ఆయన వెంట సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు

**కందుకూరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** వైసీపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డు గోకరాజుపాలెంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవ డానికి టిడిపి సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుత పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అప్పులు తెచ్చి పంచడం గొప్పకాదని, ఆదాయం సృష్టించినప్పుడే పాలకుడి సత్తా ఎంటో తెలుస్తుందన్నారు. అలా చేయడం చంద్రబాబునాయుడుకే సాధ్యమని పేర్కొన్నారు. పాలన చేతకాక సొంత పార్టీ ఎమ్మెల్యేలను నమ్మలేక సొంతవారిపైనే ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తున్నారని విమర్శించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్, షర్మిల గతంలో పాదయాత్ర చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయి భద్రత కల్పించినట్లు చెప్పారు. అయితే లోకేష్ పాదయాత్రను రోజుకో విధంగా అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమం ముందు 5వ వార్డు బృందావనం ప్రాంతానికి చెందిన నూతన కమిటీని ఏర్పాటు చేశారు. వారిలో దాసరి ప్రమోద్, గేరా నరేష్, జంగాలరాఘవ, అరుణ్‌కుమార్, మాధవరావు, మరో 10మంది యువకులను వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మృతిచెందిన టిడిపి కార్యకర్తకు నివాళి

**ఉలవపాడు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలం చాగొల్లుకు చెందికు తెలుగుదేశం కార్యకర్త డొక్కా సౌలు కుటుంబాన్ని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సౌలు కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట స్థానిక టిడిపి నేతలు టి.శ్రీనివాసులు, వి.వెంకట రమణయ్య, ఆర్.మహేశ్వరరావు, వి.శ్రీనివాసులు, టి.నరసింహనాయుడు పలువురు నేతలు ఉన్నారు.

## నేడు విద్యార్థుల కోసం ఆధార్ క్యాంప్ ఏర్పాటు

**ఉలవపాడు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం వీరేపల్లిలోని ఏపి మోడల్ స్కూల్‌లో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు ఎంపిడివోఎల్.చెంచమ్మ తెలిపారు. మంగళవారం ఉదయం 9గంటలకు స్కూల్ ఆవరణలో ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ మొబైల్ ఆధార్ క్యాంపులో ఆధార్ మార్పులు, చేర్పులు జరుగుతాయని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వెంగళరావునగర్‌లో చెత్తను తొలగించండి-మూగ జీవాలను కాపాడండి



**ఉదయగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని వెంగలరావు పంచాయితీ సచివాలయం తీరు ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా తీరు మార్చుకోకపోవడం శోచనీయమని వెంగళరావునగర్ ప్రజలు ఆందోళన వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు గ్రామంలోని చెత్తను నివాసస్థలాలకు అతిదగ్గరలో రోడ్డుపక్కన వేస్తున్నారని ఈ విషయం గ్రామ సర్పంచ్‌కి, గ్రామ కార్యదర్శికి పై అధికారులకు ఎన్నోసార్లు విన్న వించుకున్నామని కాని ఏలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. చెత్త నుండి వచ్చి దుర్గందాలు కష్టం అనుకుంటున్న తరుణంలో చెత్తలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధాలను పశువులు, ఆవులు తినడం వల్ల వాటి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం వల్ల పశువులకు, పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు స్పందించి చెత్తను అక్కడ నుండి తొలగించే ఏర్పాటు చేయాలని వారు అధికారులకు విన్నవించుకోవడం జరిగింది.

## గుండెమడకల ఉన్నతపాఠశాల విద్యార్థుల అల్పాహారానికి విరాళం



**వింజమూరు, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే స్టడీ అవర్‌లో అల్పాహారంఅందించేందుకు కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ 40వేల రూపాయల నగదును సోమవారం ప్రధానోపాధ్యాయుడు గోపిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి విరాళంగా అందజేశారు కాకర్ల సురేష్ మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెనుకబడిన నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పాతికేళ్ళ సేవా లక్ష్యంతో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తామన్నారు. వింజమూరు మండలం ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం సాధిస్తున్న ప్రగతిని తెలుసుకొని ఉపాధ్యాయుల అభ్యర్ధన మేరకు ప్రతి రోజు పాఠశాలలో నిర్వహిస్తున్న పురోగమి చేస్తున్న విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో అల్పాహారం , రక్షిత మంచినీరు అందించేందుకు ఈ కొద్దిపాటి సహాయాన్ని అందించామన్నారు .అనేక కార్యక్రమాలను తమ ట్రస్ట్‌ద్వారా అందించి ఈప్రాంత వాసిగా అందరిదీవెనలు తనకు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నా నన్నారు. ఈకార్యక్రమంలోమధురెడ్డి, ఉపాధ్యాయులు శివకోటారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయపేట కాలువ పూడిక తీయండి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జనసేన తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ రాయపేట కాలువ పూడిక తీయాలని నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ పదో డివిజన్ నందు రాయపేట కాలువ పూడిక తీసి నాలుగు సంవత్సరాలు అవుతుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో కేవలం రెండు సార్లు మాత్రమే రామ్‌నగర్, రాయపేట కాలువ డ్రైనేజి పూడిక తీశారని ఆరోపించారు. వ్యర్థాలు బయటపడి దోమలు, విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని, కాలువ నిండిపోయి వ్యర్థాలు డ్రైనేజీ నుంచి ఇంట్లోకి వస్తున్నాయి. వెంటనే కాలువ పూడిక తీయాలని కోరారు. సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సంబంధిత ఇంజనీర్‌ను ఆదేశించారు.

## బాబుని సన్మానించిన వంశీ



**కోవూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డిని రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులుగా ప్రభుత్వం నియమించడం విదితమే ఈ మేరకు సోమవారం ఆయనను వైసిపి కార్యాలయంలో ప్రవాసాంధ్రుడు వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు మారంరెడ్డి వంశీదర్‌రెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. రానున్న రోజులలో మరెన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కృష్ణా, సైరా, శ్రీనివాసులు, తదితరులున్నారు.

## రీసర్వే పేరిట భూముల్ని ఆక్రమించుకోవడం అన్యాయం



**కావలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రీసర్వే పేరుతో భూములను ఆక్రమించుకోవడం దారుణమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. జువ్వలదిన్నె గ్రామంలో అరుంధతీయవాడకు చెందిన పది మందికి ప్రభుత్వం అందజేసిన 20 ఎకరాల భూమిని రీసర్వే పేరుతో ఆక్రమించుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. సోమవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. 1992లో సిజెఎఫ్ఎస్ పథకం కింద ఒక్కొక్కరికి రెండు ఎకరాల పది మందికి 20 ఎకరాలు భూపంపిణీ జరిగిందన్నారు. అప్పటి నుంచి వారి సాగుబడిలో వుందన్నారు. ఈ భూములు సముద్రం దరి వద్ద వుండటం వల్ల ఉప్పు నీరు చేరడంతో సాగుబడి కష్టతరమైందన్నారు. వాటిని రొయ్యల గుంటల సాగుదారులకు ఇచ్చారన్నారు. కందుకూరు ప్రభాకర్‌రెడ్డి లీజు డబ్బులు చెల్లించి ఆరు సంవత్సరాల క్రితం వెళ్లిపోయాడన్నారు. అయితే తీర ప్రాంత గ్రామంలో రీసర్వే పేరుతో పెద్దపెద్ద నాయకులు ఒక్కొక్కరు పది నుంచి పదిహేను ఎకరాల వరకు వారి కుటుంబ సభ్యుల పేరుతో నమోదు చేసుకుంటున్నారన్నారు. కావలికి చెందిన రొయ్యల కంపెనీ వ్యాపారులు దళితులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. తీర ప్రాంతం కబ్జా కోరల్లోకి వెళ్లిపోతుందన్నారు. రాజకీయ నాయకుల పేర్లతో తీర ప్రాంతం భూములు మారిపోతున్నాయన్నారు. అందుచేత అన్ని హక్కులు వుండి శిస్తులు కడుతున్న దళితులకు చెందిన భూములపై వారికే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూనె కొండయ్య, వెంకయ్య, శీనయ్య, నాగరత్నమ్మ, కొండయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

## కావలి మున్సిపల్ అధికారులు ఏమైయ్యారో అర్దం కావడం లేదు



**కావలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ అధికారులు పనిచేస్తున్నారో లేదో, ఏమైయ్యారో అర్దం కావడం లేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విమర్శలు చేశారు. కావలి పట్టణ 38వ వార్డులో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా మాలేపాటి ఇంటింటికి కరపత్రాలు అందజేసి వైసిపి అరాచక పాలనపై అవగాహన కల్పించారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని వార్డులలో సమస్యలు ఎక్కువగా వున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. ఫోన్ చేసినా కూడా స్పందించే స్థితిలో అధికారులు లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజల సమస్యల్ని పట్టించుకోకపోవడం అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి నాయకులు నోరు అదుపులో వుంచుకొని మాట్లాడాలని, వారికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరికలు చేశారు. వైసిపి పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత వుందో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర అద్దంపడుతుందన్నారు. ప్రజలు వేలాదిగా తరలివచ్చి నారా లోకేష్‌కు తమ సమస్యల బాధల్ని వినిపిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఆయన వెంట నడుస్తున్నారన్నారు. గత టిడిపి పాలనలో పరిపాలన బాగుందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన



**వింజమూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం శంఖవరం సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి ఆధ్వర్యంలో గ్రామస్తులు వంక, వాగును పోరంబోకులోని ఆక్రమణలను తొలగించాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది వంక, వాగు పోరంబోకు స్థలాలను ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడంతో వర్షాకాలంలో నీరు వెళ్ళేందుకు వీలు లేక గ్రామంలోనే నిలిచిపోతాయన్నారు. ఈఆక్రమణల వలన శ్మశానానికి దారి లేకపోయిందన్నారు. ఎన్నోదఫాలు అధికారులకు విన్నవించినా గ్రామంలోని కొంతమందికి తలొగ్గి ఆక్రమణల తొలగింపులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు . వర్షపునీరు వెళ్ళేందుకు వీలు లేకపోవడంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ప్రశాంతమైన గ్రామంలో వివాదాలు , గొడవలు ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక పెద్దలకు, మండల ప్రజా ప్రతినిధులకు , ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్ళి అనేకదపాలు అధికారులను కలిసి సమస్యను విన్నవిస్తున్నామే కానీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామంలో కొంతమంది తమకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని తమపై ఎవరు ఫిర్యాదు చేసినా లాభం లేదన్నారని సర్పంచ్ పేర్కొన్నారు . ఇటీవల గ్రామంలో భూపంపిణీకి సంబంధించి అర్హులు దరఖాస్తులు అందజేసినా పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులు తమ గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు . తహసిల్దార్‌తో సర్పంచ్, గ్రామస్తులు వివిధ సమస్యలపై విన్నవించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్‌సిఎల్ ప్రాంగణ ఎంపికలు



**కావలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** సాంకేతిక విద్యతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించవచ్చునని హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధి బితిన్‌కుమార్ తెలిపారు. బ్రెయిన్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో బహుళజాతి కంపెనీ హెచ్‌సిఎల్ ప్రాంగణ ఎంపికలు సోమవారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంగణ ఎంపికలో అన్ని విభాగాలకు చెందిన 120 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వారిలో 78 మంది విద్యార్థుల్ని వ్యక్తిగత మౌఖిక పరీక్షకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన 27 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వార్షిక వేతనం 2.7 లక్షలు వుంటుందని తెలిపారు. కంపెనీ కోఆర్డినేటర్ హరికృష్ణ మాట్లాడుతూ ఈ కళాశాలలో హెచ్‌సిఎల్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు జరగడం చాలా ఆనందంగా వుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కళాశాల కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబు, కళాశాల ఏవో రమేష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నాగకిషోర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలు పేదలందరికి ఇళ్లు లబ్దిదారుల్ని ప్రోత్సహించాలి



**కావలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కావలి అర్బన్‌లో ఉగాది నాటికి 'నవరత్నాలు పేదలందరికి ఇళ్లు' పథకంలో భాగంగా 1324 ఇళ్ళు ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది సంసిద్ధం కావాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ హౌసింగ్ అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది వారివారి సచివాలయాల పరిధిలో మంగళవారం సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులను ఇళ్ళు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 1324 ఇళ్లు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మీనమేషాలు లెక్కపెట్టవద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకరంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణాల్ని యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసి ఉగాదికి లబ్దిదారులు గృహ ప్రవేశం చేసేలా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, హౌసింగ్ ఇఇ, మెప్మా అధికారులు, మున్సిపల్, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతామయి వృద్ధులకు పండ్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రత్నమ్మ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నెల్లూరు బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ రాచపాళెం రఘు మాట్లాడుతూ అప్పుడప్పుడు ఇటువంటి వృద్ధాశ్రమాలకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకుని, వారితో కాసేపు ప్రేమగా మాట్లాడితే వాళ్లు ఎంతో సంతోషిస్తారన్నారు. ఆ వయసులో వృద్ధులను చిన్నపిల్లల్లాగా చూసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంధ సేవా సంస్థల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు తమ్మినేని పాండు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న వృద్ధులను మా కుటుంబం లాగే చూసుకుంటూ ఉంటామని తెలిపారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యూర్ స్మైల్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్యూర్ స్మైల్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కనుపర్తి పాడు అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను ప్యూర్ స్మైల్ చారిటీస్ స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు షేక్ పర్వీన్ సోమవారం అందజేశారు. బ్రెయిన్ స్ట్రోక్స్ వలన పక్షవాతంలో కాలు, చెయ్యి పడిపోయిన మునెయ్య అనే ఒక నిరుపేద పేషెంట్‌కు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు మరియు బట్టలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ స్మైల్ సేవాసంస్థ ప్రెసిడెంట్ అయిన పర్వీన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు న్యూట్రిషన్ కిట్స్ వితరణ




**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** నెల్లూరు టౌన్ హాల్ నందు సోమవారం షెల్టర్ ట్రస్ట్ ఆల్ఫామెరైన్ వారి సహకారంతో నెల్లూరు జిల్లాలో ఉన్న అనాథ పిల్లలకు రూ.1000 విలువ చేసే న్యూట్రిషన్ కిట్స్ పిల్లలకు పంపిణీ చేశారు. సుమారు 100 మంది పిల్లలకు ఈ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షెల్టర్ ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.జె.సాల్మన్, మెరైన్ సంస్థ నుంచి శృతి, సిడబ్ల్యూసి చైర్మన్ మాధవీలత పాల్గొన్నారు.

## ఉపవృత్తుల వారందరికీ నేస్తం అమలు చేయండి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దెబ్బ తింటున్న చేనేత కుటుంబాలను ఆదుకోవాలని చేనేత ఉపవృత్తుల వారికి నేతన్న నేస్తం అందించాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుకు బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాలో పది వేలకు పైగా కుటుంబాలు చేనేత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. అందులో 3800 మందికి మాత్రమే నేతన్న నేస్తం కింద రూ.24వేలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూ ఉంది. కేవలం మగ్గం గుంట ఉన్న వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేస్తుంది. వాస్తవానికి పన్నెలు కట్టేవారు, ఆసులు పోసేవారు, పడుగులు చేసేవారు, అచ్చులు అతికేవారు, రంగులు వేసేవారు, అల్లులు పట్టేవారు, కండేలు చుట్టేవారు, డిజైన్ కట్టేవారు, రాట్నం ఉడికే వారు కలిసి శ్రమిస్తే మగ్గం గుంట మీదకు నేసేందుకు వస్త్రం వస్తుందది. ఉపవృత్తులన్నింటినీ విస్మరించిన దాని వలన చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో పోయింది. మగ్గం మీద ఒక కుటుంబమంతా కష్టపడితే రోజుకు రూ.450 మాత్రమే ఆ కుటుంబానికి చాలీ చాలని వేతనం వస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగితే కుటీర పరిశ్రమగా ఉన్న చేనేత రంగం అంతరించిపోతుందని రమేష్ కలెక్టర్‌కు వివరించారు. ఉపవృత్తుల వారందరికీ గుర్తింపు కార్డు ఇచ్చి నేతన్న నేస్తం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతగింజల సుబ్రహ్మణ్యం, కోట రఘురామయ్య, జైచంద్ర, ముప్వల రాంబాబు, బెల్లంకొండ రామకృష్ణ, రత్నంనాయుడు, బేరి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులు అరికట్టాలి

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మహిళలపై జరుగు తున్న దాడులు అరికట్టాలని నెల్లూరులో జరిగిన మేఘన ఘటనను ఖండిస్తూ, సోమ వారం ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివై ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీఆర్‌సీ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు పాల్గొని కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.

## ఓటు వేసి గెలిపించండి...



**కావలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయులకు అండగా వుంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడతానని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని పలు పాఠశాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు.

## చికిత్స పొందుతున్న మంజుల వాణికి పింఛను అందజేసిన వాలంటీర్



**కావలి , ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఆరోగ్యం బాగా లేక బెంగుళూరులో చికిత్స పొందుతున్న 33వ వార్డుకు చెందిన అద్దేపల్లి మంజులవాణికి ఆ వార్డు వాలంటీర్ మందా జగదీష్ పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా కావలి పట్టణ 33వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా సోమవారం పార్టీ కార్యాలయంలో వాలంటీర్ మందా జగదీష్‌ని శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్స్ అందజేసి అభినందించారు. బెంగుళూరుకు వెళ్లి పెన్షన్ అందజేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు కాసుల విజయ, పైడి కళ్యాణి, అబ్దుల్ రెహ్మాన్, వార్డు వైసిపి నాయకులు, గృహ సారధులు కందిశెట్టి రాఘవేంద్ర, బొగ్గవరపు వెంకటేశ్వర్లు, చిల్లర నరసింహారావు, ఆనాల బ్రహ్మేశ్వరరావు, గుంట్ల చంగల్‌రావు, చెక్క మాల్యాద్రి, గురజాల రవి, సేగు వెంకటేశ్వర్లు, సత్యం, వార్డు కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ ఆరు వరకు వివిధ హోదాల్లో పనిచేస్తున్న పంచాయతీ, సచివాలయ కార్యదర్శుల సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ సంఘం ఎన్నికలు ఇవోపిఆర్‌డి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. సంఘం అధ్యక్షులుగా ఎస్.కె.మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షురాలుగా ఎస్.లక్ష్మిప్రసూన, కార్యదర్శిగా వై.కొండయ్య, సంయుక్త కార్యదర్శిగా బి.సురేష్, కోశాధికారిగా కె.వి.రామకృష్ణ,గౌరవ సలహాదారులుగా ఎస్.కె.అబ్దుల్ జహీర్, శ్రీనివాసులు, వై.మల్లికార్జునతో పాటు 12 మంది కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఎన్నికల అనంతరం ధృవీకరణ పత్రాల్ని ఇవోపిఆర్‌డి శ్రీదేవి అందజేయగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని ఎంపిడివో ఆర్.గోవిందరావుతో పాటు కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## సిఆర్‌పాళెంలో బియంఆర్, విష్ణు



**బిట్రగుంట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బోగోలు మండలం చెన్నారాయునిపాళెంలో సోమవారం మోడెం శ్రీనివాసులురెడ్డి కుమారుడు మోడెం లిఖిత్‌రెడ్డి ఉత్తరక్రియలలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్, మాజీ శాస నసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలు వేర్వే రుగా పాల్గొని మృతి చెందిన లిఖిత్‌రెడ్డికి ఘ నంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివా సులురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బియంఆర్, విష్ణు వెంట వారి అనుచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదాలకు కోవూరు నేతల అభినందనల పరంపర



**కోవూరు,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** : వైసీపీ పార్టీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జిగా నియమింపబడిన పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని సోమవారం రేణిగుంట ఎయిర్‌పోర్టులో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజ న్ బాబురెడ్డి ఆధ్వర్యంలో నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మాల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంలో పైతాన్ కీలకపాత్ర



**కోవూరు,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** : సాంకేతిక పరిజ్ఞానంలో పైతాన్ యొక్క కీలకపాత్రను దృష్టిలో పెట్టుకుని ఫైనల్ ఇయర్ విద్యార్థులకు బిల్డింగ్ అప్లికేషన్ విత్ పైతాన్ అనే సాంకేతిక అంశంపై వర్క్‌షాపు నిర్వ హిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పైతాన్ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సీఎస్‌ఈ విభాగాధిపతి వి. గాయత్రి మాట్లాడుతూ పైతాన్ సాంకేతిక కంప్యూటర్ రంగంతో విస్తృతంగా అనుసంధానింపబడిందన్నారు. ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు దీనిపై పట్టు సాధిస్తే అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్ కోడెగాన్ ఐటీ సొల్యూషన్స్ సీఈవో యు. సాయిరమ్, కె. సాకేత్‌రెడ్డి, వేణుగోపాల్, కేశవదత్తులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైబర్ సెక్యూరిటీ డేటా సైన్స్ విభాగాధిపతి టి. సాయిప్రసాద్‌రెడ్డి, ఏఐఎంఎన్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్రకుమార్, ఎం. శివ నాగమణి, ఎం. కుమార్, తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ మోటార్ సైకిల్‌లో పాము



**కోవూరు,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** : చెట్టు మీద నుంచి కిందపడిన పాము ఓ మోటార్ సైకిల్ సీట్‌లో దూరి దాక్కుంది. తీరా విషయం తెలుసుకున్న ఉద్యోగస్తులు సీట్ కింద నుంచి పామును బయటకు పంపేందుకు నానా తంటాలు పడిన పరిస్థితి కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. కోవూరు డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ సోమవారం ఉదయం విధులకు వచ్చి తన మోటార్ సైకిల్‌ను ప్రాంగణంలో ఉన్న చెట్టు కింద పార్కు చేసి వెల్లాడు. ఈ నేపథ్యంలో చెట్టు మీద నుంచి కింద పడిన పాము ఎటు పోవాలో తెలియక మోటార్ సైకిల్ సీట్‌లో దాక్కుంది. విషయం తెలుసుకున్న ఉద్యోగులు ఆ పామును బయటకు పంపేందుకు నానా తంటాలుపడ్డారు. ఈ గలబాలో సీటు కింద ఇరుక్కున్న పాము చల్లగా జారుకుని చెట్ల పొదల్లోకి వెళ్లిపోయింది. దీంతో ఉద్యోగస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం

**నెల్లూరు ఫిబ్రవరి 6, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్, రూరల్ టీడీపీ మండల అధ్యక్షుడు పముజుల.ప్రదీప్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సౌత్‌మోపూరు గ్రామంలో 11వ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ కన్వీనర్లతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంపై అన్నం.సుధాకర్‌గౌడ్ నివాసంలో సమావేశం నిర్వహించారు. టీడీపీ రాబోవు కాలంలో ఏ విధంగా గతంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి టీడీపీ అధికారంలోకి వచ్చేలా ఆ కార్యక్రమాన్ని వినూత్న రీతిలో చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో టీడీపీ తొమ్మిది గ్రామాల ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

## యంఎల్‌సి ఎన్నికలకు రాపూరులో తెలుగుదేశం పార్టీ ప్రచారం




**రాపూరు,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** త్వరలో జరగబోయే తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సోమవారం రాపూరులో టిడిపి పట్టణ పార్టీఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానకంగా వున్న సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలించాలని కోరారు. కళాశాలప్రిన్స్‌పాల్ వెంకట్ నాయక్‌ను, ఇతర ఆధ్యాపకులను కలసిన టిడిపి నేతలు టిడిపి బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత ఆధ్యక్షుడు షేక్ అహమద్, ఎస్సీ సెల్ ప్రదాన కార్యదర్శి బత్తల సాయి కుమార్, నాయకులు శ్రీపురం రాజా, అల్లం రాఘవయ్య తదితరులున్నారు.

## పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి నీచ రాజకీయాలకు పాల్పడిన ఆనం



**రాపూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** వైఎస్ఆర్‌సిపి పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి నియోజకవర్గంలో నీచ రాజకీయాలకు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిపాల్పడినట్లు వెంకటగిరి నియోజకర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త, తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు ఛైర్మన్ నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం రాపూరులో నిర్వహించిన సచివాలయాల కన్వినర్‌లు ,గృహ సారధుల సమావేశంలోఆయన ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, రాపూరు యంపీపీ చెన్ను బా లకృష్ణా రెడ్డిపై ఆయన ఆరోపణల ఆస్త్రాలు సందించారు.గతఎన్నికలలో ఆనం రామనారాయణ రెడ్డికి ముఖ్య మంత్రి భీఫారం ఇచ్చి ఏమ్మెల్యేను చేస్తే ఆయన మంత్రి పదవి దక్కలేదన్న అక్కసుతో పార్టీపై, ముఖ్య మంత్రిపై అర్ధరహిత విమర్శలు చేశారన్నారు. పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి ఆనం తన సోంత సిద్దాంతాలతో నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారన్నారు. తాను రెండు సార్లు పెంచలకోనలో స్వామి వారి దర్శనానికి వెలితే తనను అవమానించారన్నారు.అయితే దేవుడు తనకు రెండు మంచి పదవులు ఇచ్చాడన్నారు.మండలంలో ఎలక్టడ్,సెలక్టడ్ పదవులన్ని ఒక్క చెన్ను కుటుంబానికి కట్టబెట్టాడన్నారు.గత ఎన్నికలలో పోతుకోండ అంకమ్మ ఆలయం వద్ద పార్టీలో అందరికి సమ ప్రాధాన్యత ఇస్తానన్న ఆయన గెలిచిన తరువాత ఓట్టు తీసిపక్కన పెట్టి పదవులన్ని చెన్ను కుటుంబానికి, కాంట్రాక్టులన్నీ ఆనం మనుషులకు కట్టబెట్టి దోపిడీకి పాల్పడారని తెలిపారు. యంపీపీ చెన్నుఇక ఫార్టీలోకి వస్తానన్నా కాని తన పక్కన కూర్చోబెట్టుకోనే ప్రసక్తే లేదన్నారు. అధికార పార్టీలో పదవులు అనుభవిస్తూ, పార్టీ వ్యతిరేక వర్గాలతో సంప్రదింపులు జరపడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట నృత్యఅకాడమీ ఛైర్మన్ పోట్టేళ్ళ శిరీషా, రాష్ట ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మేరిగ మురళీధర్, మండల జెసిఎస్‌కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, రాపూరు ఏయంసీ మాజీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, ఏయంసీ వైస్ ఛైర్మన్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్‌కె ఖాధర్‌భాషా,గుండు రాఘవయ్య, ముచ్చేలి మణి కుమార్, రాపూరు బిట్1 సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చిరెడ్డి, ఆరీఫా, డి. రమణయ్య, పలువురు యంపీటీసిలు, సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, జెసిఎస్ కన్వినర్‌లు, గృహసారథులు పాల్గోన్నారు.

## డిప్యూటి తహసిల్దారుగా విజయ్‌కుమార్




**బుచ్చి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం డిప్యూటి తహసిల్దారుగా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రేబాల పిఆర్ జడ్‌పిహైస్కూల్ 1992 టెన్త్ క్లాస్ మిత్ర బృందం కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతు గతంలోబుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తు ప్రమోషన్లుపైవెళ్లడం జరిగిందని అన్నారు. నేడు జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటేషన్‌పై బుచ్చిరెడ్డిపాళెండిప్యూటి తహసిల్దారుగా రావడం జరిగిందని ఆయన చెప్పారు.పూర్తి స్దాయిలో ప్రజల సమస్యలుపరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో లఘంతోటి మస్తానయ్య,టెంకాయల సుధాకర్.తదితరులున్నారు.

## ఉదయగిరిలో విజబుల్ పోలిసింగ్



**ఉదయగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్‌లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్నిసిఐ గిరిబాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావుఆదేశాల మేరకు ఉదయగిరిలోని పలు సెంటర్లలో విజిబుల్ పోలిసింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించామని తెలిపారు.ఈ సందర్భంగా పంచాయితీ బస్టాండ్‌లోని పలు దుకాణాల వద్ద నోపార్కింగ్‌లో నిలిపి వున్న వాహనాలకుచలానాలు వేశారు.ఇకపైన ప్రతి వారం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార క్రమంలో సిఐ గిరిబాబుతోపాటు, ఎఎస్ఐ శ్రీనివాసులు,ఉదయగిరి స్టేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## అడవులలో సందర్శన కేంద్రాలు ఏర్పాటు




**ఉదయగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** ఉదయగిరిలో జిల్లా అటవీశాఖాధికారులు ఉదయగిరి అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించారు.ఈఈ సందర్భంగా డిప్యూటి ఫారెస్టు ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అడవులలోసందర్శన కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలి పారు. అందుకు అణుగుణంగా ఉదయగిరిలోని కొన్ని ప్రాంతాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఎంపిక చేసిన విధంగా ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు వారికి అణుగుణంగా తీర్చిది ద్దుతామని అటవీశాఖ అందుకు తగిన ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పర్యా వరణ సంరక్షణ, ప్రజల సందర్శనార్దం ఇవి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే ఉదయగిరికి సమీపంలో ఉన్న సర్వరాబాద్ గ్రామానికి సమీపంలో అటవీ కర్రను అక్రమంగా తీసుకొని వెళుతున్న లారీని పట్టుకున్నట్లు తెలిపారు. ఉదయగిరి అటవీశాఖ సిబ్బందితోపాటు జిల్లా అటవీశాఖ సిబ్బంది పాల్గోన్నారు.

## పెరిగిన వడ్డీరేట్లను సద్వినియోగం చేసుకోండి




**బుచ్చి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పి.ఎస్ రత్నకుమారి, బ్రాంచ్ మేనేజర్ ఎ.ప్రతిమా, అసిసె ్టంట్ మేనేజర్ కె. సాయినికితా, అసిసె ్టంట్ మేనేజర్ ఎల్.విజయకుమారి, కార్యాలయసిబ్బంది పెరిగిని ఫిక్సిడె డిపాజిట్ వడ్డీలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రగతిసిరి 666 రోజులు స్కీం,ప్రగతి సిరి 4 వందల రోజుల సీ ్కం గురించి వివరించారు. సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం వడ్డి ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు డబ్బులు భద్రంగా ఉండాలంటే బ్యాంకులలో ఫిక్సిడ్ డిపాజిట్లు చాలా కీలకమైనవని వారు తెలిపారు.ప్రస్తుతం వడ్డి రేట్లు కూడా పెరిగాయని వారు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యలపై చైర్‌పర్సన్‌కి జనసేన వినతి



**బుచ్చి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం పురపాలక సంఘంలోని వవ్వేరు గ్రామంలో జనసేన పల్లెపల్లెకు కార్యక్ర మా న్ని నిర్వహించింది.అక్కడి సమస్యలు జ నసేన మండలాద్యక్షుల మాదవ్ రావు,ఉపాధ్యాక్షులు తుమ్మల ప్రసాద్, జనసేన నా యకులు పవన్, జనసైనికులు చైర్‌పర్సన్ మోర ్ల సుప్రజాకి,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చారు.గిరిజనకాలనీలో డ్రైనేజి కాలువల నిర్మాణం, పల్లం వీధిలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జనసేనాని పవన్‌కళ్యాణ్, జిల్లా ఇంచార్జి మనుక్రాంత్ సూచనల మేరకు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## పెనుబల్లి డొంక పోరంబోకును ఇళ్ల స్దలాలకు కేటాయించండి



**బుచ్చి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామానికి చెందిన డొంక పోరంబోకునుఇళ ్ళ స్దలాలకు కేటాయించాలని ప్రజలు కోరగా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినట్లుగ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య తెలిపారు. గ్రామంలో అనేక మంది ఇళ్ల స్దలాలు లేకనానా ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కున్నారు.ఈ విషయాన్ని ఈనెల 11 వ తేదికోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం పెనుబల్లి గ్రామంలో ప్రభుత్వం అనుకూలమైనది ఎక్కడాలేదని ఆయన పేర్కున్నారు.గతంలో అధికారులకు ఈవిషయాన్ని విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు.రెవిన్యూఅధికారులు డొంక పోరంబోకును ప్రజల ఇండ్ల స్దలాలకు కేటాయించాలని కోరారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వ్విానాథం సుబ్బరామయ్య అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు.స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళీ స్వామి, భక్తులు ఉన్నారు.

